ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా

శుక్రవారం | 29-05-2026 | పేజీలు : 7




## సురవరం ప్రతాపరెడ్డి 130 వ జయంతోత్సవం



మహబూబ్‌నగర్ అర్బన్ మే 28 (విజన్ ఆంధ్ర) : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్ట్‌లో సురవరం ప్రతాపరెడ్డి 130వ జయంతోత్సవాన్ని పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురవరం ప్రతాపరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.

## నకిలీ, తప్పుడు ఓట్లను ప్రక్షాళనే (సర్ ) లక్ష్యం



– మాజీ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు

వనపర్తి మే 28 (విజన్ ఆంధ్ర బ్యూరో)తప్పుడు ఓట్లను తొలగించడమే సర్ లక్ష్యమని మాజీ ఎంపీ పి రాములు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్ ) పై కార్యాశాల నిర్వహించారు.కార్యశాలకు ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు హాజరై ప్రసంగించారు. ఓటర్ల జాబితాలో ఉన్న నకిలీ ఓట్లు, తప్పుడు ఓట్లను పూర్తిగా ప్రక్షాళన చేయడమే ఓటరు జాబితా ప్రత్యేక

3 పేజీలో...

## త్యాగానికి ప్రతీక బక్రీద్ -మంత్రి వాకిటి శ్రీహరి



వనపర్తి మే 28 (విజన్ ఆంధ్ర ): త్యాగం, ప్రేమ, సహనం, సేవా భావానికి ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర పండుగ బక్రీద్ పండుగని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నా రు.బిబక్రీద్ పండుగ సందర్భంగా గురువారం వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి గోపాలపేట రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సమా జంలో సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం, మత సామరస్యం, పరస్పర గౌరవం మన సమాజానికి బలమైన పునాదిఅని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలందరూ కలిసికట్టుగా శాంతి, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలన్నారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,, జిల్లా ంజూ సునీత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మక్తల్, మే 28 ( విజన్ ఆంధ్ర ) “మక్తల్‌లోని ఈద్గా వద్ద గురువారం ముస్లిం సోదర సోదరీమణులకు మంత్రి వాకిటి శ్రీహరి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని మంత్రి అన్నారు. ఈద్గా వద్ద ప్రార్థనల అనంతరం వారిని ఆత్మీయంగా పలకరించారు. త్యాగం, సేవా భావం, మానవత్వానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ సమాజంలో సౌభ్రాతృత్వాన్ని, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందిస్తుందని మంత్రి అన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి, సామరస్య వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ప్రతి కుటుంబంలో ముస్లిం సోదరులు ఆనందం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నిండాలని, రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి మేధావి సాహితీవేత్త

× వనపర్తి జిల్లా లో ఘనంగా సురవరం జయంతి ఉత్సవాలు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి






వనపర్తి మే 28 (విజన్ ఆంధ్ర బ్యూరో):బహుముఖ ప్రజ్ఞాశాలి మేధావి సాహితీవేత్త న్యాయవాది తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాప్ రెడ్డిని, అన్ని రంగాలలో నిష్ణాతులని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని పేర్కొన్నారు.గురువారం పట్టణంలోని ఓ ప్రవేట్ పంక్షన్ హాల్ నందు నిర్వహించిన వనపర్తి మొట్టమొదటి ఎమ్మెల్యే సురవరం ప్రతాపరెడ్డి జయంతి వేడుకలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యతిదులుగా ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్,సాగునీటి రంగనిపుణులు వి.ప్రకాష్, గన్నమరాజు.గిరిజా మనోహర్ బాబు,తంగెళ్ల.శ్రీదేవి రెడ్డి పాల్గొన్ని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ సురవరం చరిత్రను ఇప్పటి సమాజానికి తెలియజేయడానికి ముప్పై ఏండ్లగా కృషి చేస్తున్నామన్నారు.తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప రెడ్డి గారు పెట్టాలని ఆలోచించినం. కానీ ఆ ఫైల్ పెండింగ్ లో ఉన్నపుడే ప్రభుత్వం మారిందని,ఈ ప్రభుత్వం వచ్చాక పేరు పెట్టాడటం చాలాసంతోషకరమేనదన్నారు. సంపన్న కుటుంబం నుండి వచ్చిన ఆ జీవనాన్ని ఆయన అలవరచుకోలేదన్నారు.ఈ సమాజం పట్ల ఆయనకు సంఘర్షణ ఉండేదని వచనం,కావ్యం,గేయం,పద్యాలు రాశారని .పత్రికా సంపాదకీయం చేశారని, సురవరం స్పృశించంటువంటి అంశం లేదన్నారు. ..స్వతంత్రం కోసం పోరాడారని, వందేళ్ల తరువాత కూడా ఆయన గురించి తెలంగాణ సమాజం మాట్లాడుతుందని, నిన్ను ఒక అర్భకుడు

2 పేజీలో...

## చిట్యాల - గజరందొడ్డి బిడ్జి పనులను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి



బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

5 పేజీలో...

1 పేజీ తరువాయి

# బహుముఖ ప్రజ్ఞాశాలి మేధావి సాహితీవేత్త

తెలంగాణ అనేది డిక్షనరీ లేదని మాట్లాడాడం విడ్డూరంగా ఉందన్నారు.ఆనాడు తెలంగాణలో కవులు లేరంటే సురవరం 355 మంది కవుల సమకూర్చినారని తెలిపారు.వారి రచనలతో గోల్కొండ అనే సంచిక విడుదల చేశారని,1952 లో వనపర్తిలో ఓడిపోతారని ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పోటీ చేసింది.ఆనాడు క్యాబినెట్ లోకి సురవరం గారిని తీసుకోలేదు..వనపర్తికి 13 మాసాలు మాత్రమే ఎమ్మెల్యే గా ఉన్నారు.ఆంధ్రా ను తెలంగాణలో కలుపుకున్నపుడు బూర్గుల రామకృష్ణారావు గారు ముఖ్యమంత్రి గా ఉన్నారు.నీలం సంజీవ రెడ్డిని



ముఖ్యమంత్రిని చేశారు..తెలంగాణలో సురవరంకు క్యాబినెట్ లో చోటు ఇవ్వలేదు. అదే ఆంధ్రా వాళ్ళు మనతో కలిసిన టైమ్ లో వాళ్ళకు ముఖ్యమంత్రి పదవీ ఇచ్చాం. సురవరం రాసిన మూడు పుస్తకాలు చదివితే తెలంగాణ చరిత్ర సగం తెలుస్తుంది.మాదిగల దండోరా నామకరణం చేసిందే ఎక్కడా ఆయన రాజీ పడలేదు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప రెడ్డి గారు పెట్టాలని ఆలోచించినం. ఆ ఫైల్ పెండింగ్ లో ఉన్నపుడే ప్రభుత్వం మారింది..ఈ ప్రభుత్వం వచ్చాక పేరు పెట్టారు సంతోషం..సంపన్న కుటుంబం నుండి వచ్చిన ఆ జీవనాన్ని అలవరచుకోలేదు..ఈ ప్రాంతానికి దేశ చర్రితలో గుర్తింపు తీసుకొచ్చిన మహానుభావుడన్నారు. అలాగే సాగునీటి నిపుణులు ప్రకాష్ మాట్లాడుతూ సరళా సాగర్ ప్రాజెక్ట్ తో సైఫన్ సిస్టమ్ ను వనపర్తికి తీసుకొచ్చారని, తెలంగాణ భారత దేశంలో కలవక ముందే వనపర్తిని దేశంలో కలిపారన్నారు. మహానుభావులు పుట్టిన గడ్డ వనపర్తి..పాలమూరులో తెలంగాణ వచ్చాక చాలా మార్పులు వచ్చాయన్నారు. ప్రజల జీవన విధానంలో మార్పులు వచ్చాయని, భారత దేశంలో మహబూబ్ నగర్ లోనే 67%శాతం సారవంతమైన భూమి ఉందన్నారు.కృష్ణ,బీమా,తుంగభద్ర మూడు జీవ నదులు ఉన్నాయని, పాలమూరు శ్రమ జీవులకు చిరునామా ..ప్రపంచంలో అనేక నిర్మాణాల్లో పాలమూరు వాసులు ఉన్నారని గుర్తు చేశారు. అయినా ఎందుకు 14 లక్షల మంది వలస వెళ్లారని, గట్టు మండలం లో అత్యంత ఘోరమైన పరిస్థితులు ఉండేవని,

కృష్ణ నది నీళ్లకు నోచుకోక గట్టు ఎడారి ప్రాంతంగా మారేదన్నారు. ప్రస్తుతం తెలంగాణ వచ్చాక పునరుజ్జీవం పొందిన పల్లెలు పాలమూరు జిల్లాలో కోకకోల్లుగా కనిపిస్తున్నాయన్నారు.వలస వెళ్లిన పక్షులు తిరిగి ఆవాసాలు ఏర్పరచుకున్నాయని.అస్తిత్వం అంటే మన మూలాలు..మన చరిత్ర..మన వనరులు...అనేక ప్రాజెక్టులు..మన ఆచారం..మన సంప్రదాయాలు..మన చారిత్రక కట్టడాల వల్లే తెలుస్తాయన్నారు.అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు ప్రయోజనాలు సవివరంగా వివరించారు.



బి.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ నిరంజన్ రెడ్డి గారు మనకు గొప్ప వేదిక మనకు ఇచ్చారు..మేము చదువుకునే రోజుల్లో ఒక్క ఉపాధ్యాయుడు కూడా మాకు సురవరం గారి గురించి చెప్పలేదు..మా నడిగడ్డ వాసి అయినప్పటికీ తెలియలేదు...మాకు ఎప్పుడూ ఈ విషయాలు చెప్పలేదు..దాస్యం ప్రణయ్ భాస్కర్ తెలంగాణ అనే పదం మాట్లాడితేనే అవహేళనలు చేశారన్నారు. సురవరం ప్రతాప రెడ్డి గురించి పాలమూరు జిల్లా ప్రజలకు తెలియక పోవడానికి కారణం ఎవరు..గోల్కొండ పత్రిక తెలంగాణ ప్రజలకు ఎందుకు అందుబాటులోకి రాలేకపోవడానికి కారణం ఎవరు, నమస్తే తెలంగాణ వచ్చే వరకు తెలంగాణకు అంటూ పత్రిక లేదన్నారు. ప్రాథమిక హక్కులు,మానవ హక్కుల గురించి మాట్లాడితే అవమానించారు. ఆనాడే నీ దేహం మీద నీకుండే హక్కు గురించి మాట్లాడారు.. కేంద్రమంత్రి కుమారుడి చేతిలో అఘాయిత్యానికి గురై పోలీసు స్టేషన్ కి పోతే ఫిర్యాదు తీసుకోలేదు..బాధితుల మీదనే రిటర్న్ కేసు పెట్టారు. ఈ సమాజం ఎక్కడుంది..సోషల్ మీడియా, బీఆర్ఎస్ ఆత్మ స్థైర్యం ఇవ్వకపోతే ఆ నిందితుడు దర్జాగా బయట తిరిగే వాడు..ఆర్టీసీ డ్రైవర్ వద్దు,మొక్కజొన్న కొనుగోలు చేయమని అడిగితే ఉద్యోగం తీసేసారు.. ఎక్కడుంది వాక్ స్వాతంత్ర్యం .హక్కుల గురించి ప్రతి రోజు పోరాడాల్సిన అవసరం ఉంది.. అమ్మాయిల కోసం డెబ్బై మహిళ డిగ్రీ కళాశాలలు కేసీఆర్ గారు ఏర్పాటు చేశారని తెలియజేశారు. మనోహర్ బాబు సురవరం.ప్రతాప్ రెడ్డి గారి జీవిత విశేషాలు



తెలిపారు. తంగెళ్ల.శ్రీదేవి రెడ్డి మహిళా సాధికారిత అంశంపై మాట్లాడారు. వనపర్తి జిల్లాలో సురవరం ప్రతాపరెడ్డి జయంతి వేడుకలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రతి సంవత్సరం కవులు, కళాకారులు, జర్నలిస్టులు, మేధావులు విద్య విద్యావంతులు సమక్షంలో నిర్వహిస్తారు. అదేవిధంగా మన కల నిజం పుస్తకావిష్కరణ. మాజీ మంత్రి తెలంగాణ ఉద్యమం ప్రారంభం నుండి తెలంగాణ సాధించే వరకు జరిగిన పరిణామాలు కె.సి.ఆర్ హయాములో కొనసాగిన సంక్షేమం తదితర అంశాలపై స్వయంగా రాసిన వ్యాసాల కూర్పును పుస్తక రూపములో తెచ్చిన సాహితీవేత్తలు ముఖ్య అతిథుల చేత ఆవిష్కరింప చేశారు.కార్యక్రమంలో కె.వీరయ్య, పలుస.శంకర్ గౌడ్ ,బైరోజు.చంద్రశేఖర్, సాహితీవేత్తలు,మహిళా రచయితలు,బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సురవరం జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకం



వనపర్తి మొట్టమొదటి ఎం. ఎల్.ఏ సురవరం ప్రతాప్ రెడ్డి 130వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో నిష్ణాతులు,తెలుగు భాష పరిరక్షకుడు, సంఘ సంస్కర్త,సాహితీవేత్త, న్యాయవాది సురవరం.ప్రతాప్ రెడ్డిని కొనియాడారు. సురవరం జీవిత చరిత్ర సమాజానికి స్ఫూర్తిదాయకం కావాలని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమములో సాహితీ వేత్తలు,బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన BRS రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు



బిశ్రీరంగాపురం /పెబ్బేరు మే 28(విజన్ ఆంధ్ర ): పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పెద్ద మద్దిలేటి, మౌలాలిలు గురువారం పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు యాపట్ల రాంరెడ్డి, గొల్ల బీముడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికి సమూర్తితో స్థానం ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు పార్టీ శ్రేణులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు




వనపర్తి మే 28 (విజన్ ఆంధ్ర బ్యూరో) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను వనపర్తి జిల్లా లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వనపర్తి జిల్లా కేంద్రంలోనీ హనుమాన్ టెకిడ్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి టిడిపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ బి రాములు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవానికి చిరస్మరణీయ ప్రతీకనీ, వెండితెరపై దేవతా రూపాల్లో వెలిగిన మహానటుడనీ, ప్రజాహృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించిన మహానాయకుడన్నారు.పాత్ర ఏదైనా ప్రాణం పోసిన నటసార్వభౌముడనీ, ప్రజాసేవనే పరమార్థంగా భావించిన విశిష్ట నాయకుడన్నారు.తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తిన్నారు. కార్యక్రమంలో నందమూరి అభిమానులు తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘ నాయకులు పట్టణ అధ్యక్షులు కాగితాల లక్ష్మయ్య ఆవుల శ్రీను కొత్త





గొల్ల శంకర్ డి బాలరాజ్ పి చంద్రశేఖర్ మేదరి బాలయ్య అప్పాయి పల్లి బాలయ్య శేఖర్ నక్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి బిఆర్ ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.నివాళులు అర్పించినగంధం.పరంజ్యోతి,నందిమల్ల.రమేష్,ఎం.డిగౌస్,గంధం.నాగరాజు,తోట.శ్రీను ఉన్నారు.

1 పేజీ తరువాయి

# నకిలీ, తప్పుడు ఓట్లను ప్రక్షాళనే (సర్ ) లక్ష్యం

సమగ్ర సవరణ లక్ష్యమని,చనిపోయిన వారి పేర్లు, వేరే ప్రాంతాలకు మారిన వారి ఓట్లను జాబితా నుండి తొలగిస్తారని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి, అక్రమ ఓట్లను తీసివేయడం ద్వారానే స్వచ్ఛమైన ఎన్నికలు సాధ్యమవుతాయని తాజాగా శాసనసభ ఎన్నికలు జరిగిన పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో ఈ పద్ధతి ద్వారా ఓటర్ల జాబితా క్లీన్ చేయడం వల్లే అక్కడ పోలింగ్ శాతం పెరిగిందని ఉదాహరణగా చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో జూన్, జూలై నెలల్లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ జరగనుందని ఓటరు జాబితా సవరణలో ఎక్కడ రాజకీయ పార్టీల ప్రమేయం ఉండదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉ ద్యోగులు సవరణ నిర్వహిస్తారని కాంగ్రెస్ టిఆర్ఎస్ కమ్యూనిస్టు పార్టీలు నరేంద్ర మోడీ గారిని అప్రతిష్ట పాలు చేయడానికి ఎస్ఐఆర్ పై రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు.కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంటేపల్లి పురుషోత్తం రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు వారణాసి కల్పన జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ జిల్లా మాజీ కార్యదర్శి బొయిల రామ్మోహన్ సూర్యవంశం శీను జ్ఞానేశ్వర్ యాదవ్ ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాసులు కౌన్సిలర్ విజయసాగర్ పట్టణ కార్యదర్శి చిన్న రాయుడు యువ మోర్చా పట్టణ అధ్యక్షులు మండల రాజు రాయన్న సాగర్ నాయకులు భాష పోగు నరసింహ తిరుపతయ్య యాదవ్ కొండోజు గోపీనాథ్ నక్క మహేష్ రాము నాయక్ అశోక్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జడ్చర్ల నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



జడ్చర్ల/నవాబ్ పేట/బాలానగర్ / రాజాపూర్, మే 28, (విజన్ ఆంధ్ర):పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని జడ్చర్ల ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జడ్చర్ల పట్టణంతో పాటు నవాబుపేట, బాలానగర్, రాజాపూర్, మండలాల్లోని ఈద్గాల వద్ద ఉదయం 8 గంటల నుంచే ముస్లింలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సామూహిక నమాజ్ చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ, ఇస్లాం మతంలో బక్రీద్ అత్యంత పవిత్రమైన పర్వదినమని తెలిపారు. ప్రవక్త ఇబ్రహీం త్యాగనిరతిని స్మరించుకుంటూ ఈ పండుగను జరుపుకుంటారని, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆదేశాలను శిరసావహించడం, త్యాగం, సంపూర్ణ భక్తి, పేదల పట్ల కరుణ చూపడం బక్రీద్ ముఖ్య ఉద్దేశమని వివరించారు. ప్రార్థనల ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు, పెద్దలు నూతన వస్త్రాలు ధరించి ఉత్సాహంగా కనిపి ంచారు. కుర్బానీ బంధు మిత్రులకు, పేదలకు మాంసం పంపిణీ చేశారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జడ్చర్ల సీఐ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.మండలాల వారీగా ఎస్ఐలు భద్రతా చర్యలు పర్యవేక్షించారు. ప్రార్థనలు ప్రశాంతంగా ముగిశాయి.

## పెబ్బేరులో ఇందిరా, , రాజీవ్ గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేయాలంటూ వినతి



శ్రీరంగాపురం /పెబ్బేరు మే 28 (విజన్ ఆంధ్ర :పెబ్బేరు పట్టణంలో ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మండల అధ్యక్షులు యాపల రాంరెడ్డి గారు గురువారం వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంరెడ్డి, సురేందర్ గౌడ్, గంధం రంజిత్ కుమార్ భాను ప్రకాష్ స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జటప్రోలులో ఘనంగా బక్రీద్ వేడుకలు



ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు

కొల్లాపూర్ మే 28: (విజన్ ఆంధ్ర)1పవిత్రమైన బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్న జటప్రోలు గ్రామ ముస్లిం సోదరులు సముదాయగా ఈద్గా స్థలంలో కలిసి సామూహిక ప్రార్థనలు చేశారు. గ్రామ యువత, పెద్దలు, చిన్నారులు సైతం పాల్గొని భక్తిశ్రద్ధతో నమ్మక కార్యక్రమాన్ని పూర్తి చేశారు.ప్రార్థనలు అనంతరం కుటుంబసభ్యులు, బంధు మిత్రుల మధ్య పరస్పర శుభాకాంక్షలు తెలియచేసుకుని ఐక్యతకు సంకేతంగా ఒకరిపై ఒకరు అభినందనలు తెలుపుకున్నారు. ఈ వేడుకలో గ్రామస్తులు సాంఘిక స్నేహిత్యాన్ని మరింతగా వలపార్చుకోవడంతో పాటు పర్వదినానికి ప్రత్యేక సరదా వాతావరణం కలిగింది.గ్రామ ప్రముఖులు, యువ నాయకులు ఈ సందర్భంలో అనేక మంచి సందేశాలను పంచుకున్నారు; సమాజంలో భౌతిక సౌకర్యాలు పెంచుకుని ఉద్యమాలను ప్రోత్సహించేలా యువత వద్ద కర్తవ్య బాధ్యత గుర్తుచేసారు. కార్యక్రమం సన్మానాలతో, విజయవంతమైన సంకల్పంతో ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. బక్రీద్ వేడుకల్లో జటప్రోలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మల్లయ్య పండగలో ఎమ్మెల్యే మెగా రెడ్డి




శ్రీరంగాపురం /పెబ్బేరు మే 28 (విజన్ ఆంధ్ర ):మండలం కంచిరావుపల్లి గ్రామంలో గురువారం ప్రారంభమైన మల్లయ్య దేవుడి పండగ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మల్లయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.గ్రామాల్లో నిర్వహించుకునే ఇలాంటి పండగల ద్వారా గ్రామస్తుల మధ్య ఐక్యత నెలకొంటుందని, పండుగలు జరుపుకోవడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాపర్ల రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ అరుణ జయపాల్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

## చిట్యాల – గజరందొడ్డి బ్రిడ్జి పనులను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్, మే 28 ( విజన్ ఆంధ్ర ) "పనులను వేగవంతం చేసి బ్రిడ్జిని త్వరలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.గురువారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం చిట్యాల వద్ద నూతనంగా చేపడుతున్న చిట్యాల-- గజరందొడ్డి గ్రామాల మధ్య రూ.20 కోట్లతో నిర్మిస్తున్న బ్రిడ్జి కమ్ బారేజ్ నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల నిర్మాణ నాణ్యతను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనుల్లో వేగం పెంచాలని మంత్రి సూచించారు. వర్షాలకు ముందే బ్రిడ్జి కమ్ బారేజ్ నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆయన ఆదేశించారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా స్పష్టం చేశారు.వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసేందుకు మరింత వేగం పెంచాలని మంత్రి వాకిటి శ్రీహరి అధికారులు, కాంట్రాక్టర్లను మరోసారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి. గణేష్ కుమార్, ఆనంద్ గౌడ్, శివరాంరెడ్డి, నజీర్ పాషా, బీజేపీ నాయకులు చిట్యాల లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ మారుతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమారూర్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





చిన్నంబావి,మే28 :(విజన్ఆంధ్ర) వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో 'పెద్దమారూర్ ప్రీమియర్ లీగ్' క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. నిర్వాహకులు రాజ్‌కుమార్, లోకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పోటీలను స్థానిక ఎస్సై రామన్ గౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ కేతపగ జయమ్మ-లక్ష్మయ్యలు ప్రారంభించారు.?అతిథులు టాస్ వేసి తొలి మ్యాచ్‌ను ప్రారంభించిన అనంతరం, క్రీడాకారులతో పరిచయం పెంపొందించుకున్నారు. మైదానంలో ఎస్సై, తహసీల్దార్ కాసేపు బ్యాటింగ్ చేసి యువతను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ.. యువత మద్యం, ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పోటీలు క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ సమయం వేళలు పొడగింపు – వనపర్తి సబ్ రిజిస్టర్ చంద్రశేఖర్

వనపర్తి మే 28 (విజన్ ఆంధ్ర బ్యూరో ):రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మార్కెట్ విలువల సవరణ నేపథ్యంలో రిజిస్ట్రేషన్‌ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ స్లాట్ల సంఖ్యను పెంచడంతో పాటు కార్యాలయ పనివేళలను ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 7.30 గంటల వరకు పొడిగించినట్లు వనపర్తి సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్ రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. నెల 29వ తేదీ నుండి జూన్ 3వ తేదీ వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రస్తుత మార్కెట్ విలువల ప్రకారం తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియలను పూర్తి చేసుకోవాలని సూచించారు.

## బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో 30 మంది చేరిక

పెబ్బేరు, మే 28 ( విజన్ ఆంధ్ర )టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించిన యాపర్ల గ్రామానికి చెందిన మద్దిలేటి, మొగులాల్లి అనే నాయకుల కుటుంబ సభ్యులు దాదాపుగా 30 మంది స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, వనపర్తి డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ శివసేన రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు నాయకులు తెలపడంతో పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని, అందుకు పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకోవడం జరిగిందని తెలిపారు. పార్టీ కండువా కప్పుకోవడమే కాకుండా క్షేత్రస్థాయిలో పేద ప్రజల కోసం, పార్టీ కార్యకర్తల కోసం, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట



పెబ్బేరు మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ వర్ధన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ రాజకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## సాహితీవేత్తకు సముచిత స్థానం, ఇంటర్ పాఠ్యపుస్తకంలో డా. ఇందిరా దేవి రచన

నవాబుపేట, మే 28, (విజన్ ఆంధ్ర):నవాబుపేట గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ, ఉపాధ్యాయురాలు డా. ఇందిరాదేవి రచనకు అరుదైన గౌరవం దక్కింది. విద్యార్థులకు సేవలందిస్తూనే ఆమెకున్న పరిజ్ఞానంతో 1999లో పాలమూరు జిల్లా గ్రామ దేవతలు అనే అంశంపై ప్రత్యేకంగా పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ పట్టా పొందారు. ఆ గ్రంథంలోని కొంత భాగాన్ని తెలంగాణ ప్రభుత్వం స్వీకరించి గ్రామదేవతలు – ఆచారాలు వ్యవహారాలు అనే పాఠ్యాంశాన్ని ఇంటర్మీడియట్ తెలుగు పాఠ్యపుస్తకంలో పాఠ్యాంశంగా చేర్చిందని ఆమె విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన కుటుంబ సభ్యులు, తెలంగాణ ప్రభుత్వం, ప్రముఖ రచయితలు, మీడియా మిత్రులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ సర్పంచ్



గీతారాణి, సుధాకర్, నరసింహ చారి, గాండ్ల శేఖర్ రాజు, చంద్రకళ, సీనియర్ జర్నలిస్టులు వెంకటయ్య, నర్సిములు, రాఘవేంద్ర చారి, కృష్ణయ్య, ఆమెను శాలువాతో సన్మానించారు.

## నూతన ఎస్సై ని కలిసిన మిషన్ భగీరథ యూనియన్ ప్రెసిడెంట్ ఓంకార్




గోపాల్ పేట్ మే 28 (విజన్ ఆంధ్ర ): మండలంలో నూతన బాధ్యతలు చేపట్టిన మండల ఎస్సై శశిధర్ను మిషన్ భగీరథ యూనియన్ ప్రెసిడెంట్ యాప చెట్టు ఓంకార్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం మండల స్థానిక పోలీస్ స్టేషన్లో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శశిధర్ను మండల మిషన్ భగీరథ యూనియన్ ప్రెసిడెంట్ యాప చెట్టు ఓంకార్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతను పర్యవేక్షించాలని శాంతిని నెలకొల్పాలని ఓంకార్ ఎస్సైనీ కోరారు.

## జటప్రోలు బంగారు వెంకటస్వామిని వరమర్శించిన – మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ మే 28 : (విజన్ ఆంధ్ర) జటప్రోలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు బంగారు వెంకటస్వామి ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ ఐ జటప్రోలు గ్రామానికి వచ్చారన్న విషయం బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గురువారం ఆయన నివాసానికి వెళ్లి పరమశించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడారు, మెరుగైన చికిత్స కోసం వైద్యులతో మాట్లాడుతానని కుటుంబానికి అండగా ఉంటానని బంగారు వెంకటస్వామికి హామీ ఇచ్చారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనకు రాష్ట్ర ప్రజలు చమర గీతం పాడబోతున్నారని రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ



సర్పంచ్ ఎస్కే కాజా, ప్రస్తుత ఉపసర్పంచ్ పబ్బ ప్రమోద్ గౌడ్, వార్డు మెంబర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోటలో ఘనంగా బక్రీద్ వేడుకలు, – ఈద్గా వద్ద భక్తిశ్రద్ధలతో ముగిసిన ఈదుల్ జూహా ప్రార్థనలు,

– టెలికాన్ఫరెన్స్ ద్వారా ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

కొత్తకోట మే 28. (విజన్ ఆంధ్ర )కొత్తకోట మండల కేంద్రంలోని శివారులో గల ఈద్గా వద్ద బక్రీద్ పండుగ సందర్భంగా..మండలంలోని పట్టణంలోని ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని "ఈదుల్ జుహా" ప్రార్థనలను భక్తిశ్రద్ధలతో చేశారు.ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని 'ఈద్' శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈద్గా పక్కనగల ముస్లిశీ స్మశాన వాటికలో మృతి చెందిన కుటుంబ పెద్దలకు నివాళులు అర్పించారు.ఈద్గా వద్ద పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు కలుసుకుని "ఈద్" శుభాకాంక్షలు తెలియజేశారు.ఇదిలా ఉండగా మాజీ కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్ నివాసంలో మాజీ జడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడు మాజీ జడ్పిటీసి పొగాకు విశ్వేశ్వర్ ,మాజీ సీడిసి చైర్మన్ బీసం చెన్న కేశవ రెడ్డి ,15వ వార్డు కౌన్సిలర్ అయ్యన్న,మాజీ వార్డు సభ్యులు రజియోద్దిన్,దీ=ా పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాబా,దీ=ా నాయకులు వినోద్ సాగర్,పట్టణ మైనార్టీ ఉపాధ్యక్షులు తాజ్,లైబ్రేరియన్ తాజోద్దిన్,షకీల్,ఖాజ నవాజ్,ఖాజ షవెజ్ తదితరులు పాల్గొని పండుగ వంటకం సేమియాను సేవించి మతసామరస్యాన్ని చాటారు.దీంతో పాటు మరియు మాజీ కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్ ముస్లిం మత పెద్దలను ప్రత్యేకంగా కలిసి ఈద్ శుభాకాంక్షలు తెలిపి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఇదిలా ఉండగా అర్హులైన వారు "పొట్టేలను" బలిచ్చి నిరుపేదలకు పంచి ఆనాటి ప్రవక్త ఇబ్రహీం అలై సలాం గారి ఆనవాయితీని కొనసాగిస్తూ తమ





భక్తిని చాటారు.ఇదిలా ఉండగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి టెలి కాన్ఫరెన్స్ ద్వారా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# దామరగిద్దలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





నారాయణపేట, మే 28( విజన్ ఆంధ్ర) తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు జయంతి వేడుకలు గురు వారం దామరగిద్ద మండల కేంద్రంలో టీడీపీ పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు రాము లు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపె ట్టారు.సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ ఎన్టీ ఆర్ తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించి యావత్ తెలు గు ప్రజల కీర్తి ప్రతిష్టలు ప్రపం చానికి చాటి చెప్పిన మహో న్నత వ్యక్తి అన్నారు. సమాజ మే దేవాలయం ప్రజలే దేవు ళ్ళు అన్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. సమాజం లో ప్రతి ఒక్కరికి కూడు గూడు గుడ్డ అందినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చిన ట్లు ఆనాడే ఎన్టీఆర్ చెప్పడం జరిగిందన్నారు. బడుగు బల హీన వర్గాల కోసం తెలుగుదే శం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాలను చట్టస భలకు పంపించిన పార్టీ తెలు గుదేశం పార్టీ తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ పార్టీని స్థాపిస్తే చంద్రబాబు నాయుడు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన నాయకుడ న్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహా యుగపురుషుడు ఎన్టీ ఆర్ ఆరోజు మహిళలకు ఆస్థిల సమాన హక్కు కల్పించిన ఎన్టీఆర్ అయితే ఈరోజు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించా లని నిన్న మహానాడులో మనవడు నారా లోకేష్ బాబు పార్టీ పరంగా టికెట్లు ఇచ్చి మహిళలకు పెద్దపీట వేయడం తాతకు తగ్గ మనవడు అని అనిపించుకు న్నాడన్నారు. అదేవిధంగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామని నిన్న నారా లోకేష్ సభ ద్వారా తెలిపాడని పార్టీని ముందుకు తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు లింగరెడ్డిపల్లి సర్పంచ్ మోగులప్ప, వీరన్న గౌడ్, నారాయణగౌడ్ ,నరసప్ప, అనిమిరెడ్డి,హర్షవర్ధన్, కనకప్ప,తదితరులు పాల్గొన్నారు .అనంతరం దామరగిద్ద కార్యక్రమము ముగించుకొని మహబూబ్నగర్ పార్లమెంటు పరిధిలోని షాద్నగర్లో నిర్వహిస్తున్నటువంటి వర్చువల్ మహానాడు సందర్భంగా షాద్ నగర్ కు తరలి వెళ్లారు.

తెలుగోడి ఘన కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత నాయకుడు ఎన్టీ ఆర్ అని తెలుగుదేశం పార్టీ హయంలొ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉంటూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి అహోరాత్రులు శ్రమించి స్వచ్ఛమైన సుపరి పాలనను అందించిన నాయకుడు అని టిడిపి రాష్ట్ర నాయకులు ఓంప్రకాష్ ముదిరాజ్ అన్నారు గురువారం ఎన్టీ ఆర్ 103,వ జయంతి వేడుకలను ఆపార్టీ రాష్ట్ర నాయకులు ఓంప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అంతకు ముందు సెంటర్ చౌక్ బజార్ లొ సత్యనారాయణ చౌరస్తా లొ ఎన్టీఆర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు అనంతరం అయన మాట్లాడుతు నిరుపేదల కూడు గూడు గుడ్డతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమంకొరకు నిరంతరం తపించిన నాయకుడని అన్నారు ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్ యాబన్న చౌదరి వద్ది నారాయణ భీమన్న పెంటయ్య రాములు వీరన్న తదితరులు పాల్గొన్నారు

# పేట జిల్లాలో నేటి వరకు లక్ష 31వేల986 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు - కలెక్టర్ ప్రియాంక

నారాయణపేట ప్రతినిధి, మే 28 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లాలో గురువారం నాటికి 17,148 మంది రైతుల నుండి 1,31,986 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును కొనుగోలు చేయడం జరిగినదనీ జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు.దీని విలువ రూ.315.31 కోట్ల రూపాయలు దీనిలో 15986 వరకు మంది రైతులకు రూ.262 కోట్ల



రూపాయలను చెల్లించడం జరిగినదనీ,83 శాతం అలాగే మిగతా అమౌంట్ కూడా 48 గంటల్లో రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందనీ తెలిపారు. అదేవిధంగా మన జిల్లాలో అకాల వర్షాలకు ఎక్కడైనా ధాన్యం తడిసిన అధికారుల సమన్వయంతో వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుంది. అలాగే ధాన్యం కొనుగోలు కూడా మన జిల్లాలో 98 శాతం పూర్తిగా అవడం జరిగిందన్నారు. మిగిలిన ధాన్యాన్ని కూడా రెండు రోజుల్లో కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు.

# నేడు పి ఆర్ టి యు ఆధ్వ ర్యంలో పది ప్రతిభావంతు లకు అవార్డుల ప్రదానం

నారాయణపేట, మే 28 ( విజన్ ఆంధ్ర) పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈ నెల 29న పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ప్రతిభ అవార్డుల ప్రధానోత్స వ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు యాదగిరి జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పదవ తరగ తి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన నారా యణపేట జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల మొదటి,రెండవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఈ ఫలితాలు సాధించుటకు నిరంతరము కృషిచేసిన ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ ప్రతిభ అవార్డులు అందజే యడం జరుగుతుందని తెలి పారు. విద్యార్థులు పాఠశాల విద్యను పూర్తి చేసుకొనిభావి భారతానికి అవసరమయ్యే పౌరులుగా ఎదుగుటకు ఉన్నత విద్యను అభ్యసించ డానికి ప్రోత్సహించాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్ర మం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి ,జిల్లా కలె క్టర్ ప్రియాంక,జిల్లా విద్యా శాఖ గోవిందురాజు, అధికా రులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

# సాహస వీరుడు సావర్కర్

## - నాగురావు నామాజీ




నారాయణపేట, మే 28 (విజన్ ఆంధ్ర) తొలి స్వాతంత్ర సమరయోధుడు దామోదర్ వీర సావర్కర్ సాహస వీరుడు అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావునామాజీ,సీనియర్ ఆర్ ఎస్ ఎస్ నేత జి. కుర్మన్నకొనియాడారు.సావర్కర్ 133వ జయంతి సంద ర్భంగా గురువారం నారాయ ణపేట జిల్లా కేంద్రం లో నీ వీర సావర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ హిందీ హిందూ హిందుస్థాన్! అన్న సావర్కర్ పిలుపు ఆనాటి యువతకు తారక మంత్రంగా పనిచేసింద న్నారు. స్వాతంత్ర ఉద్య మంలో ఉరితాలుగించి ఉరికొయ్యాలని కూడా పూల మాలలుగా అందుకున్న భగ త్ సింగ్ ,రాజగురు సుఖదే వులతో సహా, జలియన్ వాలాభాగ్ ఊచకోతకు కార ణమైన సైనిక జనరల్ లండ న్ వీధిలోనే తన తుపాకి తూటాకు బలిచేసిన ఉద్ధం సింగ్ లాంటి యువకుల కేందరికో స్ఫూర్తి ప్రదాత అన్నారు 1857 ప్రథమ స్వా తంత్ర సంగ్రామ చరిత్ర రచ యిత, అండమాన్ జైలులో కాలాపాని చీకటి గదిలో మూ డు ఆ జీవన కారాగార శిక్షల ను అనుభవించిన స్వాతం త్ర వీర వినాయక దామోదర సావర్కర్ చరిత్రలో నిలిచిపో యారని అన్నారు.ఆయన జీవితాన్ని నేటి యువత ఆద ర్శంగా తీసుకుని ఆయన బాటలో నడవాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయ వాది నందు నామాజీ,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ప్రధాన కార్య దర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, ప్రభాకర్, నాయకులు నక్క సత్యనారాయణ,చిన్న రఘు,ఉమాకాంత్,కుర్వ శ్రీను,చలపతి, కుమార్, మణికంఠ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మరక్షణకు కరాటే రంగంలో రాణించాలి...

- రాష్ట్ర పాడి పరిశ్రమల మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి.



నారాయణపేట,మే 28 (విజన్ ఆంధ్ర )ఆత్మ రక్షణకు విద్యార్థులు కరాటే రంగంలో రాణించాలని రాష్ట్ర పాడి పరిశ్రమల మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రం కృష్ణ గోకులం స్కూల్ ఆవరణలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీలో సీనియర్ కరాటే మాస్టర్ అశోక్ తో శిక్షణ పొందుతున్న విద్యార్థులు కరాటేలో ఉత్తీర్ణత సాధించి బ్లాక్ బెల్ట్ సాధించారు. కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించిన భావేష్ నాయుడు. రిత్విక్ అద్వైత్, రాజేశ్వరి, స్రవంతి, శివ శంకర్, యం. అఖిల్, అభిరామ్, అర్జున్, లావణ్య, భీమేష్ విద్యార్థులకు మంత్రి బ్లాక్ బెల్ట్,సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ అశోక్, మాస్టర్ శివకుమార్ యాదవ్, కానిస్టేబుల్ బాలరాజు, యం. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పైకప్పు పనులు వెంటనే పూర్తిచేయండి.



ఊట్కూర్, మే 28 ( విజన్ ఆంధ్ర) డ్రైనేజీ పైకప్పు పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తిచేయాలని పంచాయతీరాజ్ డి ఈ కళ్యాణ్ రెడ్డి సూచించారు. గురువారం ఊట్కూర్ మండల కేంద్రంలోని పాతపేట ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద డ్రైనేజీ పై వేస్తున్న పైకప్పు పనులు పరిశీలించారు. వర్షాకాలం సమీపి స్తున్న నేపథ్యంలో పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు. రహదారికి ఇరువైపులా పెద్ద డ్రైనేజీలు ఉండడంతో ప్రజలు వాహనదారులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. డ్రైనేజీ పై వేస్తున్న పైకప్పు పనులు చేపట్టడంతో వాహనాలు వెళ్లేందుకు సులభతరం అవుతుందన్నారు. అంతకుముందు స్మశాన వాటిక రహదారి కల్వర్టు పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, ఏ ఈ అజయ్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సూర్యప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఎల్కోటి జనార్దన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఎల్కోటి నారాయ ణరెడ్డి, వార్డు సభ్యురాలు సువర్ణ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదనలో కొంత భాగాన్ని ప్రజాసేవకు కేటాయించడం గొప్ప మానవత్వం–ఎమ్మెల్యే మేఘారెడ్డి



ఎబ్బేరు, మే 28 ( విజన్ ఆంధ్ర )సమాజంలో ప్రతి మనిషి తాను సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని అవసరంలో ఉన్న ప్రజల కోసం, పేదల కోసం, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఖర్చు చేయడం ఎంతో గొప్ప విషయం. సంపాదించడం మాత్రమే కాదు, ఆ సంపాదనలో కొంత భాగాన్ని ప్రజాసేవకు వినియోగించడం నిజమైన మానవత్వానికి నిదర్శన మని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు.పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో బూజల సోమమ్మ రంగారెడ్డి మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో వారి కుమారులు ఖగేందర్ రెడ్డి, హేమసుందర్ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డిలు ఏర్పాటు చేసిన కంటిపొర ఉచిత చికిత్స శిబిరాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి , జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి గార్లు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసేవ అనేది ధనవంతులకే పరిమితం కాదు. మనకు ఉన్న దాంట్లో కొంత పంచుకోవాలనే మనసు ఉంటే చాలు, ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇతర దేశాల్లో ఉంటూ తమ గ్రామాన్ని గుర్తుంచుకొని తమ తల్లిదండ్రుల పేరున ఇలాంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన బి ఎస్ ఆర్ మెమొరబుల్ సొసైటీ వ్యవస్థాపకులు ఖగేందర్ రెడ్డి, హేమసుందర్ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డిలను ఎమ్మెల్యే అభినందించారు. సమాజంలో మానవత్వం నిలవాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం చేయాలని, సేవా భావంతో ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రజల కష్టాల్లో తోడుగా నిలబడే మంచి మనసున్న వారందరికీ సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తనకు జన్మనిచ్చిన మంగంపల్లి గ్రామంలో గత గత 15, 20 సంవత్సరాలుగా గ్రామంలో సర్పంచిగా అయినప్పటి నుంచి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తన వంతు ఆర్థిక సహాయంగా 21 వేలుతో పాటు పుస్తెమెట్లను అందిస్తూ వస్తున్నానని, ఎంపీపీగా అయిన తర్వాత మండల స్థాయిలో నిరుపేద కుటుంబాల్లో మృతి చెందిన ప్రతి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా 5000 రూపాయలను మేఘన అభయాసం ద్వారా అందిస్తూ వస్తున్నామని ఆయన తెలిపారు. నేడు వనపర్తి ఎమ్మెల్యేగా నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో ఎంతోమంది చదువుకునే విద్యార్థులకు, ఆసుపత్రులకు, నిరుపేదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూనే వస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కన్నవారిని, జన్మనిచ్చిన గ్రామాన్ని ఎప్పటికీ మరువకూడదని తమకు తోచిన సహాయాన్ని అందిస్తూ రావాలన్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను సరిగా చూసుకోలేని వారిపై ప్రత్యేక దృష్టి సారించింది కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ తల్లిదండ్రులను సరిగా చూడని కుమారుల వేతనంలోంచి కొంత సొమ్మును తల్లిదండ్రులకు అందించే విధంగా చట్టం తీసుకొచ్చిందని ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయపడాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు .కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ దీః= సొసైటీ సభ్యులు,గ్రామ సర్పంచ్ పుట్ట నాగేష్, ఉపసర్పంచ్ బొల్లి రాజు మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి జిల్లా మహిళా సమస్య అధ్యక్షురాలు ఇందిర, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు బాగుంటేనే



పెబ్బేరు, మే 28( విజన్ ఆంధ్ర ) మానవుని అన్ని ఇంద్రియాలలో కెల్లా కళ్ళు చాలా ప్రధానమైనవి అని, అందుకే సర్వేంద్రియాణాం నయనం ప్రధానం కంటి వెలుగు బాగుంటేనే జీవిత లక్ష్యాలను సాధించగలమని డిసిసి చీఫ్, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు పెబ్బేరు మండలంలోని గుమ్మడ గ్రామంలో భుజాల సోమమ్మ రంగారెడ్డి మెమోరియల్ సొసైటీ, శంకర్ నేత్రాలయం చెన్నై వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మేఘ రెడ్డి, డిసిసి చీఫ్, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డిల చేతుల మీదగా ఉచిత కంటి శిబిరాన్ని రుబ్బైన కట్ చేసి గురువారం ప్రారంభించారు. ఉచిత కంటి వైద్య శిబిరాలు పేద ప్రజలకు వరం లాంటిదని, కంటి చూపు బాగుంటేనే కలలుగన్న జీవితం సహకారం అవుతుందని, కంటి పరీక్షలను ఎవరు నిర్లక్ష్యం చేయొద్దని, కంటి సమస్యలు ఏవైనా ఉంటే సమయానికి చేయించుకోవాలని డిసిసి చీఫ్, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలంటే కంటి వెలుగులు కచ్చితంగా కాపాడాలని, నాణ్యమైన వైద్య సేవలు అందించడం గొప్ప సామాజిక సేవ అన్నారు.ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, పెబ్బేరు మండల ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, నిర్వాహకులు భువనేశ్వర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## కేరళ మాజీ సీఎం పై ఈడి దాడిని ఖండించిన సిపిఎం నాయకులు




ఖిల్లా ఘనపురం మే 28(విజన్ ఆంధ్ర ):వనపర్తి పట్టణ సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు 18 వ వార్డు కౌన్సిలర్ గంధం మదన్ అధ్యక్షుతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం, రాజు, సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి పరమేశ్వర చారి పాల్గొని ప్రసంగించారు గత పది సంవత్సరాలుగా కేరళ ముఖ్యమంత్రిగా పినరయి విజయన్ ముఖ్యమంత్రిగా ఉండి ఏ రాష్ట్రంలో లేని విధంగా కేరళ రాష్ట్రంలో దారిద్రరేఖకు దిగువన లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేసిన వ్యక్తి అన్నారు. పేదవారికి నివసించడానికి ఇల్లు నిర్మించి ఇచ్చిన వ్యక్తి నీ, కేంద్ర బిజెపి ప్రభుత్వం కేరళకు ఇచ్చే బడ్జెట్లో సరిగ్గా ఇవ్వని పక్షంలో కూడా రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన మాజీ ముఖ్యమంత్రి విజయన్ అన్నారు. మీరు ఎన్ని ఈడీ దాడులు చేయించిన మా పార్టీ నాయకులపై దాడులు చేయించిన మీకు భయపడేది లేదనీ,ఇప్పటికైనా ఈడీ దాడులు కమ్యూనిస్టు నాయకులపై దాడులు ఆపకపోతే మీకు సరైన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు, జి, బాలస్వామి, ఏ ,రమేష్ ,ఎల్, బిసన్న , జి, బాలరాజు, భాస్కరు,జిల్లా ఆఫీసు కార్యదర్శి ఉమా,నందిమల్ల రాములు, పుల్లన్న ,మద్దిలేటి, బాల పిరు,మన్యం, రత్నయ్య, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

## చర్లపల్లి బీటీ రోడ్డుకు ఇరువైపులా కంప చెట్ల తొలగింపు




జడ్చర్ల, మే 28,(విజన్ ఆంధ్ర):జడ్చర్ల మండలం, చర్లపల్లి గ్రామంలోనికి వెళ్లే బీటీ రోడ్డుకు ఇరువైపులా మురికి తుమ్మ చెట్లు, కంప చెట్లు దట్టంగా పెరిగి, ఈ బాట వెంబడి ప్రయాణం చేసే బాటసారులకు, ద్విచక్ర వాహన దారులకు ఇబ్బంది కావడంతో సమస్యను గుర్తించిన సర్పంచ్ జోగు లక్ష్మమ్మ వెంకటరమణ వెంటనే స్పందించి కంప చెట్లను తొలగించడం జరిగింది. గత కొంతకాలంగా రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగి రాకపోకలకు ఆటంకంగా మారాయని, రాత్రి వేళల్లో ప్రయాణానికి ఇబ్బందిగా ఉండేదని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు పాఠశాలలు, పనులకు వెళ్లే సమయంలో ఇబ్బందులు పడేవారని చెప్పారు. అంతేకాకుండా పాములు, కీటకాల బెడద కూడా ఉండేదని వివరించారు. సర్పంచ్ చొరవతో రోడ్డు పూర్తిగా శుభ్రం కావడంతో వాహనదారులకు సౌకర్యంగా మారింది. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించినందుకు గ్రామ పంచాయతీని పలువురు ప్రశంసించారు. ఈ విషయమై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేసి సర్పంచ్ జోగు లక్ష్మమ్మ వెంకటరమణను అభినందించారు.

## చీకటిమయంలో మల్లారెడ్డిపల్లి గ్రామం

### –లైట్లు లేక చీకట్లో బతుకులు అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం – గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు సర్పంచ్ ఉన్న లేనట్లేనంటున్న ప్రజలు



నవాబ్ పేట, మే 28,(విజన్ ఆంధ్ర)నవాబుపేట మండలం పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగకపోవడంతో మల్లారెడ్డిపల్లి గ్రామం చీకటిమయంగా మారింది. సాయంత్రం కాగానే గ్రామంలో చీకట్లు అలుముకుని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్పంచ్ గ్రామంలో ఉన్న లేనట్టే అటు వైపై కన్నెత్తి చూడటం లేదు అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొందని, పాములు, తేళ్ల బెడద కూడా పెరిగిందని వాపోయారు. పలుమార్లు పంచాయతీకి సంబంధిత వార్డు మెంబర్లకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని తెలిపారు. వ్యవసాయ పనుల నుంచి ఆలస్యంగా వచ్చే రైతులు, కూలీలు చీకట్లో నడవలేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. అత్యవసర సమయాల్లో వైద్యం కోసం వెళ్లాలన్నా రోడ్లు కనిపించక ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారులు వెంటనే స్పందించి చీకట్లో ఉన్న తమ గ్రామాన్ని వెలుగులోకి తేవాలని, వీధి దీపాలు మరమ్మతు చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మహిళా పెట్రోల్ బంక్ ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్ల బృందం



నారాయణపేట ప్రతినిధి, మే 28 (విజన్ ఆంధ్ర) నారాయణ పేట జిల్లా కేంద్రంలో డీఆర్డీఏ జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా పెట్రోల్ బంక్ ను గురువారం ట్రైనీ కలెక్టర్లు శ్రీకాంత్ రెడ్డి , సచిన్ , సురేష్ , పారస్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా సమాఖ్య సభ్యులు, పెట్రోల్ బంక్ నిర్వాహకులతో ట్రైనీ కలెక్టర్ల బృందం మాట్లాడారు. పెట్రోల్ బంక్ పెట్టాలనే ఆలోచన ఎలా వచ్చింది.అధికారుల సహకారం ఎంత పెట్టుబడి పెట్టారు.ప్రస్తుతం ఎంత లాభం లో నడుస్తుంది తదితర వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా మహిళా సమాఖ్య సమావేశానికి హాజరైన అప్పటి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సలహా మేరకు తాము పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ముందుకు వచ్చామని, కోయ శ్రీహర్ష డిఆర్డిఏ కార్యాలయం పక్కనే ఉన్న 6 గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఇచ్చి, భారత్ పెట్రోలియం కంపెనీ తో రూ. కోటి 10 లక్షలు ఇప్పించారని, జిల్లా మహిళా సమాఖ్య నుంచి 35 లక్షలు పెట్టుబడి పెట్టి పెట్రోల్ బంక్ పనులు ప్రారంభించామని జిల్లా సమాఖ్య సభ్యులు కలెక్టర్ల బృందానికి తెలిపారు. అయితే అంతలోనే జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బదిలీ కావడంతో పెట్రోల్ బంక్ ఏర్పాటు మధ్యలోనే నిలిచి పోతుందని తాము భావించామని, కానీ కోయ శ్రీహర్ష స్థానంలో జిల్లా కలెక్టర్ గా వచ్చిన సిక్తా పట్నాయక్ ను కలిసి పెట్రోల్ బంక్ గురించి తెలియ జేయడంతో ఆమె సానుకూలంగా స్పందించడంతో పెట్రోల్ బంక్ పనులు పూర్తయ్యాయని, అన్ని అనుమతులతో 2025 ఫిబ్రవరి 21 న రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభింప చేసుకున్నట్లు మహిళా సమాఖ్య సభ్యులు కలెక్టర్ల బృందానికి వివరించారు. ఇప్పటిదాకా మహిళా పెట్రోల్ బంక్ ద్వారా 10 లక్షల 23 వేల లీటర్ల పెట్రోల్, 11లక్షల 62 వేల లీటర్ల డీజిల్ విక్రయించగా 61 లక్షల ఆదాయం వచ్చిందని, వేతనాలు, ఇతర ఖర్చులు పోగా, 27 లక్షల 50 వేల లాభంతో పెట్రోల్ బంక్ కొనసాగుతిండనాయ మహిళా సమాఖ్య సభ్యులు కలెక్టర్ల బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వెంకట్ రాములు, డిపిఎం జయన్న తదితరులు పాల్గొన్నారు.


# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

## - విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన



నారాయణపేట ప్రతినిధి మే 28 (విజన్ ఆంధ్ర) గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు డిమాండ్ చేశారు. పవిత్ర గోమాత వధను ప్రోత్సహించేలా ఓ వర్గం చేస్తున్న కుట్రను విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండించింది. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని వీరసావర్కర్ చౌరస్తాలో గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టి మాట్లాడారు. గోరక్షణ కోసం దేనికైనా సిద్ధమన్నారు. గో సంరక్షణ కోసం ప్రాణ త్యాగానికి కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. హిందూ సమాజ భావోద్వేగాలను రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను విజ్ఞప్తి చేశారు.దేశంలోని 50/: శాతానికి పైగా ఆయా రాష్ట్రాల్లో గోవధ నిషేధ చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. గోవధకు పాల్పడిన...గోవధను ప్రోత్సహించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అంతకు ముందుగా వీర సావర్కర్ జయంతి వేడుకలను జరిపారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివ కుమార్, వీఎచ్ పీ పట్టణ అధ్యక్షులు మురళి భట్టాడ్, కడుదాస్ ప్రవీణ్, వడ్ల శ్రవణ్, రఘువీర్ యాదవ్, సందీప్, చెన్నారెడ్డి, , ఆకాష్, రవి కుమార్ గౌడ్, సతీష్, డా . బాలాజీ, కర్లీ రాజ శేఖర్, అనిల్ రెడ్డి, కోట్ల చరణ్ రెడ్డి , బాలకృష్ణ, రవి, నరసింహ, కిరణ్, నరేష్, పోలేమోని అంజి, వెంకటేష్, తరుణ్, రేణుక, అక్షర తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ప్రీమియర్ లీగ్ రద్దు చేయాలి



**కేంద్ర క్రీడా శాఖ మంత్రి కి లెటర్ పంపిస్తున్న సామాజిక కార్యకర్త హెచ్ నరసింహ**

నారాయణపేట మే 28 (విజన్ ఆంధ్ర) ఇండియన్ ప్రీమియర్ లీగ్ రద్దు చేయాలి అని సామాజికజ కార్యకర్త హెచ్. నర్సింహా బిసిసిఐ అధ్యక్షులకు మరియు కేంద్ర క్రీడా శాఖ మంత్రికి లేఖ వ్రాసి ట్విట్టర్ లో వారి అకౌంట్ కు ట్యాగ్ చేశారు. ఈ మ్యాచులు, విద్యార్థుల పరీక్షలు ఒకేసారి ప్రారంభం కావడం వలన విద్యార్థులు చదువపై శ్రద్ధ పెట్టడం లేదని తెలిపారు. పిల్లలు, యువకులు నెలల తరబడి ఈ మ్యాచులు చూడడం వలన విలువైన సమయం వృధా చేసుకొని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. బెట్టింగ్ కు అలవాటు పడి కుటుంబాలలో తల్లిదండ్రులకు చాలా రకాల ఇబ్బందులు కల్గిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది మేధావులు, క్రీడా అభిమానులు, తల్లిదండ్రులు ఈ మ్యాచుల వలన లాభం కంటే నష్టం ఎక్కువ ఉందని అంటున్నారని తెలిపారు. ప్రపంచ కప్, ఆసియా కప్, ముక్కోనపు సిరీస్ ల వలన ఇబ్బందులు లేవు కానీ ఐపియల్ మ్యాచులు ప్రారంభం అయినప్పటినుండి రకరకాల కష్టాలను చాలా కుటుంబాల వారు అనుభవిస్తున్నారని అన్నారు.దేశ భవిష్యత్తు యువత మరియు విద్యార్థులపై ఆధారపడి ఉంది కావున వీరి జీవితాలను నాశనం చేసే ఐపియల్ రద్దు చేయాలి లేదా మ్యాచులు కుదించి విద్యార్థుల పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా షెడ్యూల్డ్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు



కొత్తకోట మే 28 (విజన్ ఆంధ్ర): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దిగువంత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ మహా నాయకుడు గొప్ప వ్యక్తి నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలను కొత్తకోట పట్టణ చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు ఈకార్యక్రమంలో కిషన్ నాయక్, జనార్ధన్ గౌడ్, వెంకట రాములు చారి, శ్రీరాములు, సత్యం యాదవ్, ఎస్ ఈశ్వరయ్య, టైలర్ బాబన్న, శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, ఒలియోద్దీన్ ఎన్టీఆర్ అభిమాన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గోపాల్ పేట మే 28 (విజన్ ఆంధ్ర ): గోపాల్పేట మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామా రావు 103 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు రాములు గారు,మండల అధ్యక్షుడు కొండ రాజు,కొత్త గొల్ల శంకర్, చంద్రశేఖర్, బాలరాజు,బాలస్వామి, వెంకటస్వామి, వెంకటయ్య,ఆంజనేయులు తెలుగువెంకటయ్య,ద్వారకేషర్ గౌడ్,చెన్నారం రవిందర్ రెడ్డి,పాలుగొన్నారు.

# ప్రసవవేళ ప్రాణ రక్షకుడు- 108

## -108 అంబులెన్స్ లో ప్రసవం తల్లి, బిడ్డ క్షేమం




నారాయణపేట, మే 28 (విజన్ ఆంధ్ర) ధన్వాడ మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళ తన నాలుగో కాన్పు నిమిత్తం పురిటినొప్పులు ఎక్కువగా కావడంతో మరికల్ 108 అంబులెన్స్ కు సమాచారం అందించింది,సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సంఘటన స్థలానికి,చేరుకొని తిరుగు మార్గమధ్యలో, కిష్టాపూర్ గ్రామం దగ్గర అంబులెన్స్ లోనే టెక్నీషియన్ కృష్ణమ్మ సహాయంతో ఆ మహిళ ఆడ శిశువుకు అంబులెన్స్ లోని జన్మనిచ్చింది, తర్వాత వాడిని దగ్గరలో ఉన్న ధన్వాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు, అక్కడ వైద్యుల పరీక్షించి,తల్లి బిడ్డ క్షేమమని మరియు 108 అంబులెన్స్ సిబ్బంది పైలెట్ వినయ్, టెక్నీషియన్ కృష్ణమ్మను బంధువులు మరియు వైద్యులు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# సరళ సాగర్, కురుమూర్తి రాయ, నెల్విడి లిఫ్టులకు మోక్షం

## CM,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలభిషేకం



మదనాపురం మే 28 (విజన్ అంధ్ర ):మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే +వీ= చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మార్కెట్ యార్డ్ చేర్మెన్ పల్లెపాగు ప్రశాంత్, మాట్లాడుతూ రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కీలకమైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేయడంపై హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు ప్రభుత్వం సరళ సాగర్ లిఫ్ట్ పునరుద్ధరణకు ఒక కోటి 94 లక్షల 20 వేలు, కురుమూర్తి రాయ లిఫ్ట్ కోసం ఒక కోటి 45 లక్షల 20 వేలు, నెల్విడి లిఫ్ట్ పునరుద్ధరణకు 92 లక్షల రూపాయలను మంజూరు చేసిందన్నారు. చారిత్రాత్మక నిర్ణయం పట్ల స్థానిక రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రాంత రైతులకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పెద్ద ఊరటనిచ్చిందనీ. నిధులు మంజూరు చేసి లిఫ్టుల పునరుద్ధరణకు అండగా నిలిచిన ముఖ్యమంత్రికి , ప్రభుత్వానికి ప్రాంత రైతాంగం ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని చెప్పారు రైతుల గుండెల్లో ఆనందం నింపినందుకు స్థానిక రైతులు, నాయకులతో కలిసి ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటలకు ఘనంగా పాలాభిషేకం చేశారు.ఇచ్చిన మాట ప్రకారం సాగునీటి రంగానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు .కార్యక్రమంలో సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ సుక్క మహేష్ కుమారు, గారు గ్రామ సర్పంచ్ శారద రామకృష్ణ గారు,జిల్లా కార్యదర్శి వేమన్న గారు,మార్కెట్ యార్డ్ వైస్ చేర్మెన్ తిరుపతి రెడ్డి, కురుమూర్తి రాయ లిఫ్ట్ చేర్మెన్ మల్లేపల్లి రాజవర్ధన్ రెడ్డి ,రామాంపాడ్ సర్పంచ్ అఫ్రిన్ అంజాద్ ,దుప్పల్లి గ్రామ సర్పంచ్. సుజాత నాగరాజు యాదవ్, మాజీ మార్కెట్ చేర్మెన్ వెంకట్ నారాయణ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు జగదీశ్,మనివర్ధన్ రెడ్డి ,గోపి స్వామి గారు,శ్రీనివాస్ రెడ్డి రవీందర్ రెడ్డి ,జ. శేఖర్,వడ్డే రాములు శ్రవణ్, శేషన్న, డైరెక్టర్ జానాయ శ్రీను, విజయ్ కురుమూర్తి స్వామి టెంపుల్ డైరెక్టర్ భాస్కర చారి, నారాయణ, సతీష్ రెడ్డి, వెంకట్ స్వామి మాజీ ఎంపీటీసీ కుర్మయ్య మాజీ సర్పంచ్ సత్యం దావీదు వెంకటన్న రాహుఫ్ కోటేష్ రాహుఫ్ తదితరులు పాల్గొన్నారు

# రైతులు చెల్లించిన రవాణా ఖర్చులను తిరిగి చెల్లించాలి జిల్లా కలెక్టర్




పెద్దమందడి మే 28 (విజన్ ఆంధ్ర ):మిల్లుల వద్ద వరి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం కావాలని, కావాలంటే హమాలి కార్మికులను అదనంగా రప్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ పెద్దమందడి మండల పరిధిలోని సప్తగిరి మరియు శ్రీ భవాని శంకర ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను సందర్శించి ఆయా ప్రదేశాల్లో వరి ధాన్యం నిల్వల కోసం జరుగుతున్న అన్లోడింగ్ ప్రక్రియను అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఆయా రైస్ మిల్లర్లతో మాట్లాడిన కలెక్టర్ వరి అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇందుకోసం మరింతమంది కూలీలను ఏర్పాటు చేసుకొని, లారీలను ఎక్కువసేపు నిలిపివేయకుండా వెంటనే అన్‌లోడ్ చేయాలని సూచించారు. గోదాముల్లో వరిని భద్రంగా నిల్వ చేయాల ని తెలిపారు. శ్రీ భవాని శంకర ఇండస్ట్రీస్ వద్ద మిల్లర్‌తో మాట్లాడిన కలెక్టర్ అదనపు నిల్వ స్థలాన్ని తక్షణమే సిద్ధం చేయాలని సూచించ ారు. తద్వారా మరింత వరి మిల్లుకు చేరే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు వరిని తరలించేందుకు తమ ప్రైవేట్ లారీలను కూడా వినియోగించాలని ఆదేశించారు. అదేవిధంగా వరి ధాన్యం నిల్వల కోసం అదనపు స్థలాలను గుర్తించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన కలెక్టర్ పెద్దమందడి మండల కేంద్రంలోని ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శిం చారు. ఇప్పటివరకు ఎన్ని వరి సంచులు తరలించారో, ఇంకా ఎన్ని సంచులు కొనుగోలు చేయాల్సి ఉందో ఇన్చార్జిలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా రైతులు కలెక్టర్‌ను కలిసి లారీల కొరత తీవ్రంగా ఉందని, వరిని మిల్లులకు తరలించేందుకు అదనపు లారీలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రవాణా ఖర్చులను తామే భరిస్తున్నామని రైతులు తెలిపారు. దీనిపై స్పందిం చిన కలెక్టర్ లారీ రవాణా కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే మరిన్ని లారీలను కొనుగోలు కేంద్రాలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే రైతులు చెల్లించిన రవాణా ఖర్చులను కాంట్రాక్టర్ నుంచి వసూలు చేసి రైతులకు తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ పాండు నాయక్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి



అచ్చంపేట మే 28 ( విజన్ ఆంధ్ర) రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించిన తర్వాత అకాల వర్షాలకు కలిసి తడిసిన మొక్కజొన్న వరి ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారు లను ఆదేశించారు గురువారం అచ్చంపేట మండలంలోని చెన్నారం గ్రామంలో లలిత ఉమామహేశ్వర కాటన్ మిల్లు నడింపల్లిలో వెంకటేశ్వర మిల్లులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు మిల్లులలో నిలువ ఉంచిన ధాన్యం బస్తాల నిలువలను పరిశీలించి నిలువ సామర్థ్యం కొనుగోలు ప్రక్రియ మిల్లింగ్ వ్యవస్థ పై అధికారు లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ధాన్యం కొనుగోలు సమయంలో తేమశాతం నాణ్యత ప్రమా ణాలను సక్రమంగా పరిశీలించి వారదర్శకంగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లా డి వారి సమస్యలను తెలుసుకున్నారు ధాన్యం కొనుగోలు రవా ణా చెల్లింపుల విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులపై రైతుల అభిప్రాయాలను కలెక్టర్ గారికి తెలుసుకున్నారు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు అధికారులు రైతుల పట్ల బాధ్యతగా వ్యవహరి ంచి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు జిల్లాలో ఎక్కడ రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో అచ్చంపేట తహసిల్దార్ సైదులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బక్రీద్ పండుగ త్యాగం, ఐక్యతకు ప్రతీక

### – ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్‌నగర్ అర్బన్ మే 28 (విజన్ ఆంధ్ర) : మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలోని మయూరి పార్కు వద్ద గల హైలే హద్దీస్ ఈద్గా మరియు న్యూ గంజ్‌లోని రహమానియా ఈద్గా వద్ద పవిత్ర బక్రీద్ (ఈద్–ఉల్–అజ్హా) పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, నిస్వార్థ సేవకు, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ఈ పర్వదినం మనలో సేవాభావం, పరస్పర సహకారం, దానధర్మాల పట్ల అవగాహన పెంచుతుందని పేర్కొన్నారు. సమాజంలో మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించడం ఎంతో అవసరమని, ప్రేమ, సౌహార్దం, సహనం వంటి విలువలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.ప్రతి పండుగ మనలోని మానవత్వాన్ని, సేవాభావాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని, ముఖ్యంగా బక్రీద్ పండుగ పేదలకు సహాయం చేయడం, పరస్పర సహకారం వంటి గొప్ప సందేశాలను అందిస్తుందని అన్నారు. చిన్న చిన్న విభేదాలను పక్కనబెట్టి సోదరభావంతో జీవిస్తేనే సమాజం శాంతియుతంగా ముందుకు సాగుతుందని పిలుపునిచ్చారు.అలాగే మహబూబ్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా విద్యా రంగంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, డిజిటల్ లెర్నింగ్ సెంటర్ల ఏర్పాటు, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పన వంటి చర్యల ద్వారా విద్యా రంగాన్ని బలోపేతం చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమాల్లో యూసుఫ్ బిన్ బదర్, మహ్మద్ సలీమ్, జియొద్దీన్ సైఫ్, నేమతుల్లా సాబ్, జాబేర్ బిన్ సయీద్, ఇస్సా అమోధి, మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ సీజన్ -4 ను ప్రారంభించిన



మల్దకల్ మే 28( విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో వాలీబాల్ (ఈవిఎల్)సీజన్ -4 టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా మల్దకల్ ఎస్ఐ శ్రీహరి,సర్పంచ్ పి. వినోద్ కుమార్ హాజరై వారి చేతుల మీదుగా టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉదయ్ కిరణ్,మాజీ ఉప సర్పంచ్ నరసింహులు, గోపాల్, గంగన్న, తిమ్మన్న,పిఈటి. రవి, వెంకట్రాములు, క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించిన వేసవి శిక్షణ శిబిరం

## - ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి ఉషారాణి

మహబూబ్ నగర్ అర్బన్ మే 28 (విజన్ ఆంధ్ర) : తాటికొండ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఉషారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పీఎం శ్రీ పథకంలో భాగంగా నిర్వహించిన ఈ వేసవి శిబిరంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఆటలు, పాటలు, మాటలతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో ఈ శిబిరం కీలక పాత్ర పోషించిందని తెలిపారు.విద్యార్థులకు వినోదంతో పాటు విజ్ఞానం కూడా అందించేలా శిబిరాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా బయట తిరగకుండా విద్యార్థులు శిబిరంలో పాల్గొని సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎంతో మంచి విషయమని పేర్కొన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ బాలు యాదవ్ బైకాని గారు మాట్లాడుతూ, ఈ శిబిరంలో ప్రతిరోజూ సుమారు వందమంది విద్యార్థులు పాల్గొని వివిధ కార్యక్రమాల్లో తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు.




కార్యక్రమానికి హాజరైన మహిళా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు అంగన్వాడీ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు వాలంటీర్లుగా సేవలందించిన ప్రణవి, కుసుమ, అభినయ మరియు అనుశ్రీలను ఘనంగా సన్మానించారు.

# రైతుల్లో ఆందోళన వద్దు..15 రోజుల్లో వరి ధాన్యం ప్రక్రియను పూర్తి చేస్తాం

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి మే 28 (విజన్ ఆంధ్ర ):వరి ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం ప్రతి ఒక్క గింజను కొనుగోలు చేసి, వచ్చే 15 రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేస్తాంమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి స్పష్టం చేశారు.గురువారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండలం చిట్యాల శివారులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యం నిల్వ కోసం అదనంగా ఏర్పాటు చేసిన గోదామును అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి సందర్శించి అక్కడ జరుగుతున్న అన్లోడ్ ప్రక్రియను పరిశీలించారు. ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న కలెక్టర్ పరిష్కారానికి హామీ ఇచ్చారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం ప్రతి ఒక్క గింజను కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. వచ్చే 15 రోజుల్లో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తిస్థాయిలో కంప్లీట్ చేస్తామని హామీ ఇచ్చారు. అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఆ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి బాయిల్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో అకాల వర్షం కారణంగా 600 మెట్రిక్ టన్నుల ధాన్యం తడవగా వాటిని బాయిల్ మిల్లులకు తరలించినట్లు తెలిపారు. జిల్లాలో గత రెండేళ్ల నుంచి రికార్డు స్థాయిలో వరి ధాన్యం దిగుబడులు వస్తున్నాయని తెలిపారు. గతంలో సీజన్ కు లక్ష 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వచ్చేదని, గత రెండేళ్ల కాలం నుంచి ఒక సీజన్ కు జిల్లాలో 2,50,00 మెట్రి టన్నుల వరకు ధాన్యం దిగుబడి వస్తోందని కలెక్టర్ తెలిపారు అత్యధిక దిగుబడి ధాన్యం నిల్వ కోసం గోదాముల్లో స్థలం కొరత ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో ఈసారి వరి ధాన్యం కోతలు ఆలస్యంగా ప్రారంభం కావడం, బీహార్ నుండి వచ్చే హమాలీల కొరత కూడా కొనుగోళ్ల ప్రక్రియ నెమ్మదిగా సాగడానికి ఒక కారణమని తెలిపారు. జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్ కు సంబంధించి ఇప్పటివరకు 1,50,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలించడం జరుగుతోందని, ఇంకా లక్ష మెట్రిక్ టన్నుల దాకా కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కొనుగోలు చేసిన ధాన్యాన్ని 45 ప్రాంతాల్లో అన్లోడింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం నిలువకు స్థలం కొరత ఏర్పడిన నేపథ్యంలో చిట్యాల మార్కెట్ యార్డులోని షెడ్ 1 ను గోదాముగా మార్పిడి చేసుకొని ధాన్యాన్ని అన్లోడింగ్ చేసి నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అదనంగా స్థలాలను ఏర్పాటు చేయడం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హమాలీలను సైతం వీలైనంత ఎక్కువ మందిని రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ చిమనగుంటపల్లి శివారులో ఉన్న లక్ష్మీ వెంకటేశ్వర గోదామును సందర్శించి అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. హమాలీలను ఎక్కువ మందిని రప్పించి అన్లోడ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు.

### మిల్లర్ల యజమానులు దాన్యం దించుకోవడానికి సహకరించాలి



జిల్లాలోని రైస్ మిల్లర్లు వరి ధాన్యాన్ని దించుకోవడంలో ప్రభుత్వానికి సహకరించి, సమన్వయంతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వరి ధాన్యం నిల్వ కోసం అదనపు స్థలాల అంశంపై అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడులు వచ్చిన నేపథ్యంలో వరి ధాన్యం నిల్వ కోసం అదనపు స్థలం అవసరం ఏర్పడుతోందని తెలిపారు. కాబట్టి జిల్లాలోని రైస్ మిల్లర్లు వరి ధాన్యా న్ని దించుకోవడంలో ప్రభుత్వానికి సహకరించి, అన్లోడ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. మిల్లర్ల వారీగా గోదాములలో ఖాళీ స్థలాలపై చర్చించిన కలెక్టర్ అదనంగా వారికి ధాన్యం బస్తాల కేటాయింపు పై సూచనలు చేసి, వేగంగా దింపుకోవాలని ఆదేశించారు. నిల్వ కోసం అందు కు తగ్గ అద్దె చెల్లించడం జరుగుతుందని తెలిపారు. వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, కార్మిక శాఖ అధికారి రవి, మార్కెటి ంగ్ శాఖ అధికారి స్వరణ్ సింగ్, డి సి ఓ రాణి, డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లై ఆంజనేయులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి



వనపర్తి,మే 28 (విజన్ ఆంధ్ర బ్యూరో ): బక్రీద్ పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్తు విధులను జిల్లా ఎస్పీసునిత రెడ్డి పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలపై అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.

# అన్నదాతలకు న్యాయం చేయకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం



గద్వాల మే 28 (విజన్ ఆంధ్ర) రాబోయే రెండు రోజుల్లో జిల్లాలోని కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి లారీల ద్వారా తరలించకపోతే భరసా ఆధ్వరంలో కలెక్టర్ రేట్ ను ముట్టడిస్తామని బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు హెచ్చరించారు. గురువారం మల్దకల్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెస్తే గోనె సంచులు, హమాలీలు, లారీలు లేక రోజుల తరబడి కేంద్రాలలో రైతులు పడిగాపులు కాసే పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే అక్కడ గన్ని బ్యాగులు, టాబ్ ఫారములు లేక హమాలీలు లేక, కొన్న ధాన్యాన్ని తరలించడానికి లారీలు కూడా లేకపోవడంతో రైతులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీనికి తోడు అకస్మతిగా వచ్చే ఆకాల వర్షాలకు దాన్యం పూర్తిగా తడిసిపోవడంతో పాటు కొన్నిచోట్ల మొలకలు రావడంతో రైతు పరిస్థితి దారుణంగా తయారయ్యిందని విమర్శించారు. రైతు సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు జనార్ధన్ రెడ్డి, డి. శేఖర్ నాయుడు, నరసింహులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి జిల్లా ప్రశిక్షణ సన్నాహక సమావేశం



గద్వాల మే 28 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డీకే బంగ్లాలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో జిల్లా ప్రశిక్షణ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రశిక్షణ ఇంచార్జ్ అయ్యంగారి ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ జిల్లా ప్రశిక్షణ కార్యక్రమం జూన్ 4,5వ తేదీలలో ఎస్వీ ఈవెంట్ హాల్ లో ఉ ంటుంది. ఈ ప్రశిక్షణా శిబిరం 4వ తేదీ ఉదయం 7:00 గంటలకు ప్రారంభమై 5 తేదీ సాయంత్రం 5:00గంటల వరకు ఉంటుందని అన్నారు.శిక్షణ శిబిరంలో మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ , రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, బిజెపి నాయకులు 200 మంది హాజరవుతారని అన్నారు.ఈ శిబిరంలో 11 అంశాలు శిక్షణ కార్యక్రమం ఉంటుందని అన్నారు. బిజెపి పార్టీలో ప్రతి 3సంవత్సరాలకు జాతీయ స్థాయి, జిల్లాస్థాయి, మండలాలలో శిక్షణ తరగతులు నిర్వహించడం ఒక బీజేపీ పార్టీకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా,జిల్లా ప్రశిక్షణ ప్రబారి రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు ల్,జిల్లా ప్రధాన కార్యదర్శి లు రవి కుమార్ ఎక్బోటే ,కేకే.రెడ్డి ,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా మహిళ మోర్చా సమత గౌడ్,కౌన్సిలర్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.